రహదారి కంకరమయం

- అధ్వానంగా మారిన నీలంబావి రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

బీబీనగర్: బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధి ఆవాస గ్రామమైన నీలంబావి రహదారి కంకరమయంగా మారింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గొల్లగూడెం గ్రామం నుంచి 2కిలో మీటర్ల దూరంలో గల నీలంబావి గ్రామానికి 10ఏళ్ల క్రితం ఉపాధి హామీ నిధుల ద్వారా మట్టిరోడ్డు వేశారు. కానీ నేటి వరకూ ఈ రహదారి బీటీ నిర్మాణానికి నోచుకోలేదు. కంకర రోడ్డుపై నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు పేర్కొంటున్నారు.

ఎక్కడికక్కడ గుంతలు, కంకర..

నీలంబావి గ్రామానికి గొల్లగూడెం మీదుగా, భువనగిరి మండలం అనాజిపురం మీదుగా రోడ్డు మార్గం కలిగి ఉంది. ఇరువైపులా రహదారిపై ఎక్కడికక్కడ గుంతలు పడడంతో పాటు అడుగడుగునా కంకర తేలింది. దీంతో వాహనదారులు అవస్థలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. తమ గ్రామం చిన్నది కావడంతో ప్రజాప్రతినిధులు చిన్నచూపు చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు విన్నవించుకున్నా బీటీ రోడ్డు నిర్మాణం చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కంకరమయమైన నీలంబావి గ్రామ రహదారి

ఎమ్మెల్యే చొరవ చూపాలి



మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించేలా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించాలి. 10ఏళ్ల నుంచి రహదారి మరమ్మతుల కోసం ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మా గ్రామం పై చిన్నచూపు కనబరుస్తున్నారు.

– మల్లారెడ్డి, నీలంబావి

సమస్యల పరిష్కారంలో విఫలం



మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 21, 22, 23వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలువురితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చేసింది ఎమిలేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ అధ్వానస్థితిలో ఉందన్నారు. భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధిలో ఆఖరిస్థానంలో ఉందన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన 16 మంది పిల్లలను దత్తత తీసుకొని వారి బాగోగులను గూడూరు ఫౌండేషన్ చూసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు పాదరాజు ఉమా శంకర్‌రావు, కౌన్సిలర్లు ఉదయగిరి విజయకుమార్, రాకేష్, బాలరాం, సుమ వెంకటేశం, నరసింహారావు, ఎట్టయ్య, శ్రీనివాస్, పుల్ల శివ కుమార్, రమేష్, కిట్టు, రాము, కృష్ణ పాల్గొన్నారు.

రెండు వైన్స్‌లకు 102 దరఖాస్తులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని రెండు మద్యం దుకాణాలకు మొత్తం 102 దరఖాస్తులు వచ్చాయని మోత్కూరు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో వైన్స్ షాపు నంబర్–74కు 54 దరఖాస్తులు, వైన్స్ షాపు నెంబర్–75కు 48దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

క్లుప్తంగా

యూరియా కొరత లేకుండా చూడాలి

మోటకొండూర్ : యూరియా కొరత లేకుండా చూడాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎరువుల గోదాంను ఆయన పరిశీలించారు. గోదాం వద్ద ఎరువుల కోసం బారులుదీరిన రైతులతో మాట్లాడారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాతతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత లేదని సరిపోను తంబ్ ఇంప్రెషన్ తీసుకోవాలని ఉన్న నిబంధనతో నెట్‌వర్క్ స్లోగా ఉండడంతో కొంచెం సమయం పడుతుందని ఆమె ఫోన్‌లో తెలిపారు. ఆయనవెంట బీజేపీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, అనంతుల పాండురంగారెడ్డి, ఎల్లేష్ పాల్గొన్నారు.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి

భువనగిరి : వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షాల ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన దీక్ష శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ వేములకొండను మండలం చేయడానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వేములకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాలకు పరిపాలన సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములకొండ మండల సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న అండెం సంజీవ రెడ్డి

గుండాల : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నూనెగూడెం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు నిలదీయాలన్నారు. అనంతరం పలువురు నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపడిశాల ఎంపీటీసీ కొర్న నరేష్, మాజీ ఎంపీటీసీ సూదగాని రామచంద్రయ్య, పొన్నగాని నారాయణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దీన్, కనకారెడ్డి, పరశురాములు, అన్నెపర్తి యాదగిరి, రమేష్, రాజిరెడ్డి, కె.రవికుమార్, చిటుకలయ్య తదితరులున్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ కోరారు. శనివారం పట్టణ కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో కృష్ణారెడ్డి, సైదులు, మదుకృష్ణ, ముత్యాలు, యాదయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : ఈ నెల 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని దత్తప్పగూడెం గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్య, వైద్యం, రహదారులు, సాగు నీటి వనరుల లాంటి సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మామిడి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, రమేష్, పిట్టల చంద్రయ్య, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

యాదగిరిగుట్ట: గ్యాస్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని హెచ్‌పీ గ్యాస్ నల్లగొండ సేల్స్ ఏరియా మేనేజర్ యువ వశిష్ట అన్నారు. పట్టణంలో శనివారం గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సురక్ష గ్యాస్ పైప్‌ను చేంజ్ చేసుకోవాలన్నారు. గ్యాస్ లీకేజీలు సంబవించినప్పుడు 1906కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్‌పీ గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని బ్రిలియంట్ స్కూల్ చైర్మన్ పూర్ణచందర్‌రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పావనికోటేశ్వరి, వైష్ణవి, విజయలక్ష్మి, రజిత, నాగలక్ష్మి, రాణి, వేణి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం



భువనగిరి : హన్మాన్‌వాడలో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

భువనగిరి : పట్టణంలోని హన్మాన్‌వాడ, సంజీవనగర్, జంగయ్య కాలనీలో శనివారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇండ్ల వెంకటేష్, కుక్కదూగ సోమయ్య,కొల్పుల వివేకానంద, కనక బాలరాజు, బాలకృష్ణ, తుపాకుల శ్రీను, వెంకటకృష్ణ, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా కంతమహేశ్వరస్వామి పండుగ



భూదాన్‌పోచంపల్లి : కంతమహేశ్వర స్వామి బోనాల ఉత్సవంలో పాల్గొన్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో శనివారం కంతమహేశ్వరస్వామి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకుని డప్పువాయిద్యాలతో ప్రదర్శనగా వచ్చి స్వామివారికి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడిగె శంకరయ్యగౌడ్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీటీసీ సుర్వి సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ సుర్వి రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొడిగె మల్లయ్య, సుర్వి శివగౌడ్, సుర్వి నర్సింహ, మునుకుంట్ల రామచంద్రం, మల్లేష్, పరమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఆలేరురూరల్ : 5కే రన్‌లో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు

ఆలేరురూరల్ : ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు. ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమన్నారు. ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉందన్నారు. ఒక ప్రజాప్రతినిధిని ఓటు ద్వారానే ఎన్నుకోవా లన్నారు. అలాంటి ఓటును దుర్వినియోగం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఏసీపీ శివరాంరెడ్డి, సీఐ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ సలీం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొంగిడి సునీత చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మెల్యే గొంగిడి సునీత చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

బొమ్మలరామారం : మండలంలోని ఫక్కీర్‌గూడెం – బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి చిత్ర పటానికి శనివారం పలువురు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడ బోయిన గణేష్, ఎంపీటీసీ బోయిని లతా నర్సింహ, భాస్కర్, తక్కళ్ల బాల్ రెడ్డి, రాజు, గంగాదేవి మల్లేష్, శంకరయ్య, నర్సింహ, శ్రీనివాస్, కిష్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్, పాండు, శ్రీశైలం పాల్గొన్నారు.

వృద్ధులకు గొడుగుల పంపిణీ

రామన్నపేట : మండల కేంద్రంలోని వృద్ధులకు బీజేపీ రాష్ట్రకమిటీ సభ్యుడు శేపూరి రవీందర్ శనివారం గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణలక్ష్మి పథకం

బొమ్మలరామారం : పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణలక్ష్మి పథకం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి, తిర్మలగిరి, మేడిపల్లి, హాజీపూర్ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణ లక్ష్మీ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, అంజనేయులు, సర్పంచ్‌లు బట్కీరు బీరప్ప, గణేష్, కవితా వెంకటేష్ గౌడ్, జూపల్లి భరత్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణ లక్ష్మీ చెక్కులను శనివారం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కర్రె వెంకటయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, శ్రీశైలం, బాలయ్య, చంద్రశేఖర్, నర్సింహులు, బాలక్రిష్ణ, సంపత్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

ఆలేరురూరల్ : సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని ఆలేరు ఎస్సై వెంకటశ్రీను అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో షాప్ యజమానులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. దుకాణాదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బేతిరాములు పాల్గొన్నారు.

రమణేశ్వరంలో ప్రత్యేక పూజలు

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో దశ విద్యాదేవతల ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి దశ దేవతలకు 36 విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతిర్మయి భవాని, శివ పుత్రిక శివాని, భక్తులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్: సీపీఐ(ఎం) ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న నిర్వహించనున్న జిల్లా సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం మండలంలోని సాధువెల్లి గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడీ కుమార్ ఆవిష్కరించా రు. కార్యక్రమంలో శ్రీనివాస్, సాయిరాం, సుగుణ, నర్సయ్య, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కలకుంట్ల శ్రీకాంత్

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కలకుంట్ల శ్రీకాంత్‌ను నియమిస్తూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలుయాదవ్ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మోహన్‌బాబునాయక్, బొంత రాములు, ఎల్లేశ్‌యాదవ్, తిరుపతి పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక బాలుర పాఠశాల విద్యార్థులకు గూడూరి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు గూడూరు మంజునాథరెడ్డి శనివారం బౌల్స్, వాటర్‌బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ దూసరి వెంకటేష్, కోటేశ్వర్, తిరుమల దేవి, అనిత, నాగరాజు, గిరి, సాయి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



భువనగిరి : ఫొటోగ్రాఫర్స్‌ను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

భువనగిరి : పట్టణ కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఫొటో గ్రాఫర్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, అధ్యక్షుడు పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, ఆగేశ్వర్‌రావు, వేమూరి అశోక్‌కుమార్, గంధమల్ల రాజు, కృపాన గరం ఫణిందర్, గుజ్జ నరేష్, శివకుమార్, మొగిలిపాక కనక రాజు, జాకీర్, గణేష్, అభిషేక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : వలిగొండ మండల కేంద్రంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కొంపల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగరవేసి ర్యాలీ నిర్వహించారు. ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొమ్మగాని గణేష్, అప్ప అంబరీష, వెంకటేష్, బల్లెపు కృష్ణ, అమనగంటి శ్రీరామ్, కృష్ణస్వామి, బోగారం రామదాసు, రాంకిషోర్, కృష్ణారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పందిరి రమేష్, కందోజ నరసింహాచారి, కుమారస్వామి, బత్తిని మహేష్, కందోజు రవి కిరణ్ చారి, కంకాల ప్రభాకర్, దూసరి శ్రీను, గడ్డమీద సంతోష్, దూసరి ప్రవీణ్ గౌడ్, పసునూరి బస్వరాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే చిత్రటపటానికి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి యశోద, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ అలివేలు, మండల వైద్యాధికారి డాక్టర్ కాటం రాజు, మెట్టు రామచంద్రారెడ్డి, తెంజరేని రవీందర్, తొర్పునూరి సాయిలు, కందగట్ల కృష్ణ, వరగంటి వెంకటేష్, బొడిగె ప్రభాకర్, చంద్రశేఖర్, బలరాం, శివచారి, స్వామి, రాఘవేంద్ర, గణేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఫొటోగ్రాఫర్ గొట్టిముక్కుల రమేష్ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గుద్దేటి పాండు, ప్రధాన కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, సహాయకార్యదర్శి రవ్వ నవీన్, గౌరవ సలహాదారులు దోర్నాల మధుసూధన్, చింతల రామకృష్ణ, సభ్యులు పెండెం బాలలింగం, చెక్క మల్లేశ్, దొడ్డమోని వంశీధర్, సదానందం, గోదాసు సతీష్, సీత శ్రవన్, వంగూరి నరేశ్, వెంకటాచారి, రామేశ్వర్, జంగయ్య, నగేశ్, వెంకట్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంట రాజు, మండల ఉపాధ్యక్షుడు చాట్లపల్లి సిద్దులు, బిర్రు శ్రీనివాస్, సురేష్, నర్సింహులు, నరేష్, భరత్‌కుమార్, శ్రీకాంత్, ఉపేందర్, హరిప్రసాద్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్ర పటానికి పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉగ్గె నరేష్, ఫొటో గ్రాఫర్లు గజరాజు కాశీనాథ్, మహర్షి, ఎలగందుల మహేష్, శోభన్‌బాబు, కట్టికోల రమేష్, రంగ పరుశరాములు, కొండపల్లి సాంబ, ఉగ్గె నవీన్, రాగటి శ్రీశైలం, చిత్తాల్ల అనిల్, నాగుల నరేష్, ప్రవీన్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టి కర్త లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనితాశ్రీనివాస్, ఫొటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ధ్యానబోయిన రమేష్, రాష్ట్ర మహిళా విభాగము అధ్యక్షురాలు ఏశాల శారదక్రిష్ణ, క్రిష్ణ, కొండల్, నరేశ్‌చారి, ఉద్దీప్, నాగరాజు, సాయిదీప్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టి కర్త జకాస్ మండే డాగూరే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్, ఉపాధ్యక్షులు సమ్మద్‌పాషా, ప్రధాన కార్యదర్శి ఎలగందుల స్వామి, కొల్లపజ్జుల శ్రీనివాస్‌శర్మ, యాదగిరి, బాలరాజు, మహేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీమల వీరస్వామి, కోశాధికారి కందుల ప్రవీణ్, ఫొటోగ్రాఫర్లు గుండు శ్రీను, చేపూరి అనిల్, గొడిశాల రమేష్, జిక్కి, కోమటి జనార్దన్, సురేష్, ఎడ్ల శ్రీకాంత్, జలాల్, గనగాని రాజేష్, మహేష్, సాయివికాస్, రాజశేఖర్, ప్రశాంత్, శేఖర్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో లూయిస్ డాగూరే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగయ్య, దయాకర్, మల్లయ్య, ప్రవీన్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : డాగూరే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటో గ్రాఫర్లు



మోత్కూరు : కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు



చౌటుప్పల్ : ప్రభుత్వాస్పత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లు రద్దుచేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరి : ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్, వనం రాజు మాట్లాడారు. జిల్లాలోని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 215 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. సర్దుబాటు కార్యక్రమంలో భాగంగా అక్రమంగా 20 మంది ఉపాధ్యాయులు కోరిన చోట డిప్యూటేషన్లను వేసుకోవడం జరిగిందన్నారు. అక్రమ డిప్యూటేషన్లకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో చింతల శివ, రాజు, నాగరాజు, రాహుల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బహదూర్‌పేటను పంచాయతీగా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలో విలీనం చేసి బహదూర్‌పేటను తిరిగి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు బహదూర్‌పేట వాసులు శనివారం ఎమ్మెల్యే గొంగిడి సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనమయ్యాక ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో వట్టిపల్లి సిద్ధిరాజు, దొంతుల సరేష్, కమ్మంపల్లి శ్రీరాములు, నరేష్, కూళ్ల శేఖర్, పద్మ, వట్టిపల్లి పద్మ పాల్గొన్నారు.

మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్

బీబీనగర్: మండలంలోని గురుకుల మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల, సీసీఎంబీ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న జన్యువు– ఆరోగ్య సంధానం కార్యక్రమంలో భాగంగా శనివారం మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీఎంబీ రీసెర్చ్ కోఆర్డినేటర్ కేదార్‌నాథ్, కళాశాల ప్రిన్సిపల్ పాండురంగశర్మ, వైస్ ప్రిన్సిపల్ ఝాన్సిరాణి, జీవశాస్త్ర అధ్యాపకులు శ్రీలత, రూప, స్రవంతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఏఎస్ఐ శంకర్‌నాయక్ అన్నారు. పట్టణ కేంద్రంలోని గౌతమి గ్రామర్ స్కూల్‌లో శనివారం రాచకొండ పోలీస్ కమీషనరేట్, జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఈ వ్‌టీజింగ్, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రావుల జంగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండారు నర్సింహ, పాష, శ్రీశైలం, లక్ష్మణ్, ధర్మయ్య, ఊషయ్య, స్వామి, మల్లేషం, మనోజ్, ప్రకాష్, యాదయ్య పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిరావాలి

చౌటుప్పల్ : సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో సూర్యాపేటలో ఆదివారం నిర్వహించనున్న బహిరంగ సభకు తరలిరావాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం

చౌటుప్పల్ : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం అన్నారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం జరిగిన ఆరోగ్య సమితి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పోలోజు శ్రీధర్‌బాబు, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, ప్రణతి, వరకుమారి, అరుణ, బాలశ్రీ, శ్యామల, లావణ్య పాల్గొన్నారు.

ఫ్యాన్ బహూకరణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రానికి పరకాల రామస్వామి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు పరకాల నర్సయ్య శనివారం ఫ్యాన్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సక్కుబాయి, ఆయా ఉపేంద్ర, పరకాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.